ALEAP వారు వరద బాధితులకు ఐదు లక్షల రూపాయల విరాళం...




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

వరద బాధితులకు విరాళంగా నెల రోజుల పెన్షన్ ఇచ్చిన రిటైర్డ్ తహసీల్దార్...




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 264 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- గురువారం 19 సెప్టెంబర్ 2024

# వారందరికీ ప్రభుత్వం వరాలు...




- మహిళలు, ఎస్సీ, ఎస్టీ పారి శ్రామికవేత్తలకు లబ్ది
- 40 ప్రతిపాదనలతో సరికొత్తగా రూపకల్పన
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధే లక్ష్యం
- ఎంఎస్ఎంఈ పాలసీ 2024 విడుదల
- మాదాపూర్‌లో ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎంఎ స్ఎం ఈ పరిశ్రమల స్థాపన, అభి వృద్ధి దిశగా చర్యలకు పూనుకున్న రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలసీని తిసుకువచ్చింది. ఎంఎస్ఎంఈ చిన్న, మధ్యతరహా పరి శ్రమల పాలసీ 2024ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మాదాపూర్ శిల్పకళా వేదికలో జరిగిన కార్య క్రమంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ అధికారులు, పరిశ్రమల శాఖకు సంబం ధించిన 22 అసోసియేషన్స్ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు హాజర య్యారు.చిన్న, మధ్యతరహా పరిశ్ర మలు ఎదుర్కొం టున్న ఆరు అదంకులను ఈ కొత్త పాలసీ ద్వారా ప్రభుత్వం గుర్తించింది. భూమి సౌలభ్యత మూలధన లభ్యత, ముడిపదార్థాల అందు బాటు శ్రామిక, శక్తి కొరత, సాంకే తిక సౌలభ్యత లేక పోవడం, మార్కెట్లతో అనుసంధానం లేకపోవడం వంటి అంశాలు తెలం గాణలోని ఎంఎస్ఎంఈలు ఎదు ర్కొంటున్న సవాళ్లుగా ప్రభు త్వం గుర్తించింది. ఈ అడ్డంకు లను తొలగించడానికి 40 ప్రతిపాద నలు చేసింది. సరస మైన ధరలకు భూ మిని అందించ డం, ఆర్థిక వనరులను అందుబాటులో ఉంచడం, ముడి పదార్థాల లభ్యతను అందు బాటులో ఉంచ డం. నైపుణ్యం గల కార్మికుల లభ్య త మెరుగుప రచడం, నూతన సాంకేతికతను ప్రోత్స హించడం, మార్కెట్లతో అనుసంధానత మెరు గుపరచడం వంటి అంశాలతో ఎంఎస్ఎంఈలకు దన్నుగా నిలవ బోతున్నట్లు పాలసీలో పేర్కొన్నది.ఇదిలా వుండగా ప్రభుత్వం నిర్మించాలని భావిస్తున్న ప్రతి పారి శ్రామి క పార్కులో 20 శాతం ప్లాట్లు ఎంఎస్ఎంఈల కోసం రిజర్వు చేయను న్నట్లు కొత్త పాలసీలో ప్రభుత్వం పేర్కొన్నది. వచ్చే ఐదేళ్లలో ప్రతి జిల్లాలో ఒక పారిశ్రా మికి పార్కు ఏర్పా టు చేయబోతున్నామని, అలాగే ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య 10 పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం నిర్మిం చబోతున్నదని స్పష్టం చేసింది. ఈ 10 పారిశ్రామిక పార్కులలో 5 ఎంఎస్ఎంఈ పార్కులు ఉండనున్నాయి. వీటిలోని ప్రతి ఎంఎస్ ఎంఈ పార్కులో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామిక వేత్తలకు, 15 శాతం ప్లాట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రా మిక వేత్తలకు రిజర్వ్ చేయను న్నట్లు ప్రభుత్వం తెలిపింది. అలాగే ఎంఎస్ఎంఈలను సమర్థవం తంగా అమలుపరిచి నిర్వహణ, పర్య వేక్షణ కోసం ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయనున్నది.గతంలో ఉన్న టీఎస్ ఐపాస్ పాలసీ వల్ల పెద్ద కంపెనీలకే ప్రయోజనం ఉందని, అందువల్ల కొత్త ప్రభుత్వం వచ్చాక ముఖ్య మంత్రి, మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా ఎంఎస్ ఎంఈల కోసం పాలసీ ఉం డాలని సూచించారని ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి జయేశ్ రంజన్ చెప్పారు. దేశంలో ఎంఎ స్ఎం ఈలకు సంబ ంధించి రాష్ట్ర పరిస్థితి మెరుగు పడేలా ఈ పాలసీ రూపొందించామ న్నారు. కంపెనీలు, సంస్థల తో పోలిస్తే ఎంఎస్ఎంలు సమస్యలు ఎదుర్కొంటున్నాయని వీటిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందిచాలనేది ఈ పాలసీలో పొందుపరి చామన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే చర్య


- జమిలి ఎన్నికలపై ప్రధాని మోడీ వ్యాఖ్య



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికకు కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపడంతో దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కమిటీ సిఫార్సులను ఆమోదించింది. దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ'ఎక్స్' వేదికగా స్పందించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత శక్తిమంతంగా, భాగస్వామ్యయుతంగా మార్చే కీలక ముందడుగుగా పేర్కొన్నారు. ఉన్నతస్థాయి కమిటీకి నాయకత్వం వహించినందుకు, నివేదిక రూపకల్పనలో భాగంగా అన్ని వర్గాలతో విస్తృత చర్చలు జరిపినందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు అభినందనలు తెలిపారు. 'ఒక దేశం– ఒకే ఎన్నికలు' విధానాన్ని అమలు చేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియ సులభతరం అవుతుందని, తద్వారా వేగవంతమైన ఆర్థికాభివృద్ధి సాధ్యమని కమిటీ తన నివేదికలో పేర్కొంది. పదేపదే ఎన్నికల వల్ల వలస కార్మికులు పలుమార్లు ఓటేయడం కోసం సెలవులపై తమ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని.. దీంతో ఉత్పత్తిలో అంతరాయం కలుగుతోందని వెల్లడించింది. దీన్ని నివారించాలంటే జమిలి ఎన్నికలే ఏకైక పరిష్కారమని పేర్కొంది. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. 18 రాజ్యాంగ సవరణలను ప్యానల్ సిఫార్సు చేసింది.

# కాంగ్రెస్ ఖాతాలో కెసిఆర్ పాలనలో అభివృద్ధి

## గొప్పలు చెప్పకోవడం శోచనీయమన్న హరీష్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేసీఆర్ పాలనలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి, భారాస సాధించిన విజయాలను.. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఖాతాల్లో వేసుకుంటూ గొప్పలు చెప్పుకోవడం శోచనీయమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు 'ఎక్స్' వేదికగా విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఎంఎస్ఎంఈలు ఎంతో అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఎంఎస్ఎంఈలు మూతపడ్డా.. తెలంగాణ రాష్ట్రంలో అనుసరించిన ఐపాస్ లాంటి విధానాలు ఎంఎస్ఎంఈలను దృఢంగా నిలిపాయని గుర్తు చేశారు. పెట్టుబడుల్లో 115 శాతం పెరుగుదలతో దేశంలో అగ్రగామిగా నిలవడంతో పాటు, ఉద్యోగాల కల్పనలో రాష్ట్రం 20 శాతం వృద్ధిరేటు సాధించిందని గుర్తు చేశారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు 30 శాతం ఉద్యోగ అవకాశాలు లభించాయని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈ రంగంలో స్థిరమైన వృద్ధి నమోదు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భారాస పాలనలో సాధించిన ఘనతను వారి ఖాతాలో వేసుకుంటూ గొప్పలు చెప్పుకొంటోందని విమర్శించారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి చేసిన కృషి, భవిష్యత్తు కార్యాచరణ ఏంటో చెప్పకుండా గత ప్రభుత్వ విజయాలతో కాలం గడపడం శోచనీయమని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.



# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

## - ఎక్స్ వేదికగా ఓటర్లకు రాహుల్ వినతి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇండియా బ్లాక్‌కి ఓటు వేస్తే.. మీరు వేసే ఓటు జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. బుధవారం జమ్మూకాశ్మీర్‌లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓటర్లను ఉద్దేశించి పోస్టు చేశారు. 'దేశ చరిత్రలో తొలిసారి జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదాను తొలగించి.. దాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. ఇది మీ అందరి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే. ఇది జమ్మూకాశ్మీర్‌ను అవమానించడమే' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. సందర్భంగా 'మీ ప్రతి ఓటు ఇండియా బ్లాక్‌కు వేస్తే.. అది మీ హక్కులను పునరుద్ధరిస్తుంది. ఉపాధి అవకాశాల్ని కల్పిస్తుంది. మహిళలను బలపరుస్తుంది. స్త్రీలను చీకటి యుగం నుండి బయటకు తెస్తుంది. జమ్మూకాశ్మీర్‌ని మళ్లీ సుసంపన్నం చేస్తుంది. అందుకే ఇళ్లనుంచి బయటకు వచ్చి మీ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోండి. 'ఇండియా'కు ఓటు వేయండి' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మ్మూకాశ్మీర్‌లో 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు జరుగుతు న్నాయి. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1వ తేదీన ఇక్కడ పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్, సిపిఐ(ఎం), పాంథరిన్ పార్టీ కలిసి పోటీ చేస్తున్నా యి. ఇక పిడిపి, బిజెపి, ఇతర పార్టీలు ఎన్నికల్లో తలపడనున్నాయి.

# పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి

- అమల్లోకి ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభం




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** పిల్లల కోసం బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రారంభించారు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారు ఈ పెన్షన్ ఖాతాను వినియోగించుకోవచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను ఆన్‌లైన్‌లో లేదా బ్యాంక్ శాఖను లేదా పోస్టాఫీసులో ప్రారంభించొచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలో కనీసం రూ.1000 మదుపు చేయొచ్చు. ఎన్‌పీఎస్ విత్‌డ్రాలకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. భవిష్యత్‌లో మంచి ప్రతిఫలం అందుకోవాలను కునేవారు ఎన్‌పీఎస్ ఖాతాను ఎంచుకోవచ్చని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో 1.86 కోట్ల మంది ఎంపిక చేసుకున్నారని, వారి మదుపు విలువ రూ.13 లక్షల కోట్లుగా ఉందని పేర్కొన్నారు. ఎన్‌పీఎస్‌లో పెట్టుబడులు ఈక్విటీలో 14 శాతం, కార్పొరేట్ డెట్‌లో 9.1 శాతం, ప్రభుత్వ సెక్యూరిటీల్లో 8.8 శాతం చొప్పున ప్రతిఫలం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌పీఎస్ ఖాతాకు వాత్సల్య అదనం. చిన్నారుల పేరు మీద ఎవరైనా ఖాతా తెరిస్తే వారికి 18 ఏళ్లు వచ్చాక సాధారణ ఖాతాగా మారుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించాయి. పథకం ప్రారంభం ఐసీఐసీఐ బ్యాంక్ కొందరు చిన్నారుల పేరు మీద వాత్సల్య ఖాతాలను ప్రారంభించింది. తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా వాత్సల్య స్కీమ్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేపడతామని ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు మద్దిరాల ఈ సందర్భంగా తెలిపారు.

# ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు నిధులిస్తారా?

- భారతీయ సంస్కృతికి నిలయమైన శిశు మందిర్ లకు పైసలెందుకు ఇవ్వరు?
- నిర్వీర్యమవుతున్న ప్రభుత్వ పాఠశాలలను ఎందుకు పట్టించుకోరు?
- దేశ చరిత్రను వక్రీకరిస్తూ విదేశీ భావజాలాన్ని పెంచిపోషిస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టులు
- శిశు మందిర్‌లు లేకుంటే సమాజమే నిర్వీర్యమయ్యే ప్రమాదం
- జమ్మికుంటలోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన హాస్టల్ బ్లాక్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి




తెలుగు రాష్ట్రాలకు యువ ఐపిఎస్‌ల కేటాయింపు 2లో

# రానున్న రోజులలో కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే..

● హనుమకొండ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ పై, బిజెపి నేత చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ధర్నా చేపట్టిన కాంగ్రెస్ ● మోడీ ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను చూసి బీజేపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోంది ● పార్లమెంట్ సాక్షిగా కుల గణన చేసి తీరుతామని ప్రకటించిన నాయకుడు రాహుల్ గాంధీ









**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్):** రాబోయే రోజులలో దేశంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి వెంటనే క్షమాపణలు చెప్పాలని, రాహుల్ గాంధీ పై బీజేపీ వివాదస్పద వ్యాఖ్యలను నిరసిస్తూ.. హన్మకొండ అంబెద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభకర్ తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మండి పడ్డారు. బీజేపీ కులాలు, మతాలను అడ్డుపెట్టుకొని దిగజారుడు రాజకీయాలు చేస్తుందన్నారు. జాతి అనే పదం తెలియని వారు కూడా కుల గణన గురించి మాట్లాడుతున్నారని, ఎన్ని అవమానాలు ఎదురైనా పార్లమెంట్ సాక్షిగా కులగణన చేసి తీరుతానని రాహుల్ గాంధీ గారు ప్రకటించారాని పేర్కొన్నారు. గొప్పలకు పోయి అప్ కీ బార్... చార్ సౌ పార్... అని విర్రవీగిన బిజెపికి కనీసం 300 సీట్లు దక్కలేదని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆ భయంతోనే బీజేపీ చౌకబారు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏవిధంగా అయితే కాంగ్రెస్ బలపడిందో అదేవిదంగా రానున్న రోజులలో కేంద్రంలో కూడా రాహుల్ గాంధీగారి నాయకత్వంలో కాంగ్రెస్ బలపడతు ందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ఏకైక లక్ష్యంగా, రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగురావేయడమే ఎజెండగా ప్రతీ ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. ఒక్కో రోజు ఒక్కో రాష్ట్రంలో ఓటమి అంచున ఉన్నామనే విషయాన్నీ గ్రహించిన బీజేపీ ఉద్దేశపూర్వకంగానే ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ మైండ్ గేమ్ ఆడుతున్నారని ఆరోపించారు. దేశంలో మతాలు, కులాలతోనే కాకుండా దేవుళ్లను అడ్డుపెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూసే ఏకైక పార్టీ బీజేపీ పార్టీ అని దుయ్యబట్టారు. ఢిల్లీ బీజేపీ మాజీ ఎమ్మెల్యే తన్వీ దర్ సింగ్, మహారాష్ట్ర శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ రాహుల్? గాంధీ పై చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. బీజేపీ వెంటనే రాహుల్ గాంధీ గారికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రావూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కార్పొరేషన్ చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ALEAP వారు వరద బాధితులకు ఐదు లక్షల రూపాయల విరాళం...



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్):** అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెనార్స్ ఆఫ్ ఇండియా (ALEAP) ముఖ్యమంత్రి సహాయ నిధికి 5 లక్షల రూపాయల విరాళం అందించింది. ALEAP అధ్యక్షురాలు కన్నెగంటి రమాదేవి, ఉపాధ్యక్షురాలు అడుసుమిల్లి దుర్గా భవాని, సంయుక్త కార్యదర్శి పల్లవి జోషి ALEAP పాలసీ –2024 ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి ఆ మేరకు చెక్కును అందించారు. బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ విరాళం అందించినందుకు వారందరినీ ముఖ్యమంత్రి అభినందించారు.

## వరద బాధితులకు విరాళంగా నెల రోజుల పెన్షన్ ఇచ్చిన రిటైర్డ్ తహసీల్దార్...



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్):** రిటైర్డ్ తహసీల్దారు ప్రొద్దుటూరు చంద్రసేనా రెడ్డి తన నెల రోజుల పెన్షన్ రూ. 89,232 ను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించారు. ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులుని కలిసి ఆ మేరకు చెక్కును అందించారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ విరాళం అందించినందుకు వీరికి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.


## ఎల్పిజి 500 గ్యాస్ సబ్సిడీదారులకు అందజేత



**రామడుగు, సెప్టెంబర్ 18 (పిసీడబ్ల్యు న్యూస్) :** రామడుగు మండలకేంద్రంలోనిగ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రొసీడింగ్ కాఫీ ఎల్పీజీ 500 గ్యాస్ సబ్సిడీదారులకు అందజేసి న జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షుడుబొమ్మరవేని తిరుపతి ముదిరాజ్ వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా రూపాయలు ఐదువందలకే ఎల్పిజి సిలిండర్లు అందజేస్తున్న సంగతి తెలిసిందే ఈ పథక లో లబ్ధిదారులుగా ఎంపిక సిలిండర్ పొందిన వారికి డిజిట్ ద్వారా బ్యాంక్ అకౌంట్లో సబ్సిడీ జమ చేస్తున్నారు అకౌంట్లోలో డబ్బులు నాలుగు రోజుల్లో జమ కానట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి 180042500333 పరిష్కరించుకోవచ్చునని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు నీలం లక్ష్మణ్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ మల్లేష్ తిరుపతి శ్రీనివాస్ గ్రామ మహిళలు తదితరులుపాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు యువ ఐపిఎస్‌ల కేటాయింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (పిసీడబ్ల్యు న్యూస్) :** రెండు తెలుగు రాష్ట్రాలకు యువ ట్రైనీ ఐపీఎ÷– లను కేటాయిస్తూ కేంద్రం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్కు హరియాణాకు చెందిన దీక్ష, తమిళనాడుకు చెందిన సుష్మిత, ఏపీకి చెందిన బొడ్డు హేమంత్ , మనీషా వంగల రెడ్డిలను కేటాయించింది.తెలంగాణకు జమ్మూకశ్మీర్‌కు చెందిన మనన్ భట్ , తెలంగాణకు చెందిన రుత్విక్ సాయి కొట్టే, సాయి కిరణ్, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన యాదవ్ వసుంధరను కేటాయించారు.




# ఎంఎస్ఎంఈలకు ఊతమిచ్చేలా సర్కార్ పాలసీ

● మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 18 (పీసీడబ్ల్యు న్యూస్):** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విధానం ఆ పరిశ్రమల ఆర్థిక పరిపుష్టికి ఊతమిచ్చేలా ఉందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. పారిశ్రామికరంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశంలో, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరిశ్రమల శాఖ ద్వారా నూతన పాలసీని రూపొందించడం, దాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం ముదావహమని ఆయన పేర్కొన్నారు. ఈ నూతన పాలసీ ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు బలోపేతమవు తుందని, తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంతకాలం సమస్యలను ఎదుర్కొంటున్న ఎంఎస్ఎంఈలు ఈ పాలసీతో ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు పారిశ్రామికవాడల్లో ఎంఎస్ఎంఈలకు స్థలాలను కేటాయిస్తే, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆయా స్థలాలను గవర్నమెంట్ నుంచి కొనాల్సి వచ్చేదని, ఫలితంగా పెట్టుబడి మొత్తంలో ఎక్కువ డబ్బు స్థలం కొనుగోలుకు ఖర్చు చేయాల్సి వచ్చేదని, దీంతో పరిశ్రమ ఏర్పాటుకు మరింత అప్పులు చేయాల్సి రావడం వారికి భారంగా మారేదని, అయితే ఇప్పుడు నూతన పాలసీతో చిన్నతరహా పరిశ్రమలు స్థాపించాలనుకున్న వారు స్థలాన్ని కొనాల్సిన అవసరం ఉండదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



తెలిపారు. ఏకంగా 33 ఏళ్ల వరకు లీజుకు తీసుకునే వెసులు బాటును ఈ పాలసీ కల్పిస్తుందని, దీంతో పారిశ్రామికవేత్తలపై ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు స్థాపించ బోయే పరిశ్రమల కోసం పక్కా భవనాలు కూడా లీజు పద్ధతి లో ఇస్తారని, ఈ భవనాలను కూడా పరిశ్రమలకు అనువుగా ప్రభుత్వ,ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తారని ఆయన వివరించారు. నిర్ణీత గడువులోగా పరిశ్రమను స్థాపించకుంటే లీజుకిచ్చిన భూమిని, భవనాలను వెనక్కి తీసుకుంటారని ఆయన తెలిపారు. ఈ నూతన విధానం తో రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు.

## నిమజ్జనానికి వస్తున్న గణపతులకు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**మల్కాజ్గిరి, 18(పిసిడబ్ల్యు న్యూస్ ప్రతినిధి):** సఫీల్ గూడ చౌరస్తాలో వినాయక నిమజ్జనం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్టేజ్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిమజ్జనానికి వస్తున్న గణపతులను స్వాగతం పలకడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ గారు విచ్చేసి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్ జి ఎన్ వి సతీష్ కుమార్ పిట్టల శ్రీనివాస్ గుండా నిరంజన్ రాందాస్ సంతోష్ ముదిరాజ్ జీడి సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్ వినోద్ యాదవ్ చెన్నారెడ్డి ఎస్ ఆర్ ప్రసాద్ బాబు సత్యనారాయణ ఉమేష్ సింగ్ సురేష్ సింగ్ కన్నె మల్ల నాగరాజు ధర్మేష్ యాదవ్ సందీప్ గౌడ్ రఘు యాదవ్ చంకు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మించిన సఫిల్ గూడా రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

**మల్కాజ్గిరి, 18 (పిసిడబ్ల్యు న్యూస్ ప్రతినిధి):** గౌరవ మల్కాజిగిరి శాసన సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు, గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారితో కలసి నేడు నూతంగా నిర్మించిన సఫిల్ గూడ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మల్కాజిగిరి నియోజక వర్గ సమగ్ర అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను. రైల్వే అధికారుల దృష్టికి ఇదివరకే పలు సమస్యల పరిష్కారం కోసం సంప్రదించాను, గౌరవ పార్లమెంటు సభ్యులు అనుభవజ్ఞులైన శ్రీ ఈటెల రాజేందర్ గారి సహకారంతో మున్ముందు నియోజక వర్గ అభివృద్ధికి కలసి పనిచేస్తాం.అని తెలిపారు.ప్రాజెక్టు ఖర్చు2.23 కోట్లు.బిల్డింగ్ ఖర్చు 1.86 కోట్లు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సునీత రాము యాదవ్,శ్రవణ్, రాజ్యలక్ష్మి, రాము యాదవ్, DRM విష్ణోయి తదితరులు పాల్గొన్నారు.





## ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు నిధులిస్తారా?

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 18(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ : ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులిస్తుండటం శోచనీయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "చీపురపుల్లతో సైతం ఏకే 47లు తయారు చేసేంతటి శిక్షణనిస్తూ ఉగ్రవాదాన్ని పోషిస్తూ దేశ భద్రతకు ముప్పుగా పరిణమించిన మదర్సాలకు ప్రభుత్వాలు నిధులివ్వడం ఎంత వరకు సమంజసం? అదే సమయంలో భారతీయ సనాతన సాంప్రదాయాలను, సంస్కృతిని పెంపొందిస్తూ విద్యను అభ్యసిస్తున్న సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలకు ప్రభుత్వం నిధులెందుకు ఇవ్వడం లేదు?"అని ప్రశ్నించారు. ఈరోజు కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన హాస్టల్ బ్లాకును కేంద్ర మంత్రి ప్రారంభించారు.



# పీసీసీ అధ్యక్షున్ని అభినందించిన బీసీ సంఘం నాయకులు

**● బీసీ కులగణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాలి ● బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ బాలసముద్రం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు పీసీసీ అధ్యక్షులు గా కొత్తగా నియమితులై, బాధ్యతలు స్వీకరించిన మొదటిసారి హన్మకొండ కు వచ్చిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో కలసి శాలువా కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు కులగణను చెప్పట్టి స్థానిక సంస్థల ఎన్నికలో 42% రిజర్వేషన్లు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తౌటం రవీందర్, బీసీ విద్యార్థి సంఘము కేయు ఇంచార్జి అరేగంటి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు కురిమిళ్ల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా కార్యదర్శి కోలా ప్రతాప్, జిల్లా నాయకులు పంజాల మధు, కొడారి అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బాసిత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జూలై వాడ బాసితి ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచ నీటి పర్యవేక్షణ అవగాహన కల్పించడమైనది. ఈ సమావేశంలో ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెల్లి ఉపేందర్ రెడ్డి, సలహాదారు కే మల్లారెడ్డి పాల్గొని నీటి పరిరక్షణ గూర్చి వివరించారు. విద్యార్థిని విద్యార్థులు ప్లే కార్డ్స్ ద్వారా రోజువారి నీటి పర్యవేక్షణ నినాదాలు చెబుతూ అభినయం చేశారు, వక్తలు మాట్లాడుతూ... మనము నీటిని వృధా చేస్తున్నాం, జాగ్రత్తలు తీసుకోకపోతే, 2050 నాటికి భూమి మీద త్రాగడానికి నీరు దొరకదు, స్నాన పానాధులు మానేసి, శరీరానికి రసాయనాలు రాసుకోవలసి ఉంటుంది, తలంటు కోవడానికి నీరు దొరకక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అన్న మాటలను గుర్తు చేశారు. కాబట్టి అందరం నీటిని సద్వినియోగ చేసుకుంటూ .. వృధాను అరికెడుతూ.. పొదుపుగా వాడుకోవాలన్నారు. మనం అందరం ఆదర్శవంతమైన పర్యావరణ సమాజాన్ని నిర్మాణానికి పాటుపడతామన్నారు.

# రాహుల్ గాంధీ జోలికొస్తే బిజెపికి ఉనికి లేకుండా చేస్తాం

**● కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిజెపి నేతల దిష్టిబొమ్మ దగ్ధం**

**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జోలికి వస్తే బిజెపి నాయకుల ఉనికి లేకుండా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు ఏఐసీసీ అగ్రనేత,పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఢిల్లీ బీజేపీ నాయకులు,మాజీ ఎమ్మెల్యే తన్వీ దర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో ధర్నా చేసి ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి మాజీ ఎమ్మెల్యే తన్విదర్ సింగ్ ల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి గాడ్స్ వారసుల్లారా ఖబర్దార్ దేశం కోసం ప్రాణాలర్పించి తునకలుగా రక్తం చిందించిన వారసుడు రాహుల్ గాంధీ జోలికొస్తే డీజే నాయకుల ఉనికి లేకుండా చేస్తామని బయట తిరగాలంటే గుండెలో ఉనుకు పుట్టేలా చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే మత రాజకీయాల పార్టీ కాదని అన్ని మతాలను అన్ని కులాలను గౌరవించి కలుపుకుపోయే పార్టీ అని అన్నారు.ఆర్ఎస్ఎస్ ముసుగులో కుల మతాలకు చిచ్చు పెట్టే పార్టీ బిజెపి అని విమర్శించారు. జాతీయ పార్టీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బిజెపి నాయకుడు ఢిల్లీ రాజధాని నడిబొడ్డున అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బెదిరించిన ప్రధాని మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షా ఏమాత్రం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. బిజెపి నేతల అహంకారపూరితమైన మాటలను మానుకోవాలని తక్షణమే నరేంద్ర మోడీ దీనికి బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, వెంకటాచారి,దొంగరి శంకర్, వెన్నం సోమిరెడ్డి,పాడ్యా రమేష్ నాయక్, అరవింద్,ప్రవీణ్ యాదవ్,మహేష్ యాదవ్,జలగం వెంకన్న,ఇమ్మడి శ్రీనివాస్,అభిరామ్, బోలగాని శ్రీనివాస్, మేఘ్యా నాయక్, రంగయ్య, దేవుడు,మధు,చంటి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం, ఎంపీ డాక్టర్ కడియం కావ్య







**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (పీసీడబ్ల్యూ న్యూస్):** హన్మకొండలోని శ్రీభద్రకాళి అమ్మవారిని బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, మహదాశీర్వచనం అందజేశారు. ఎమ్మెల్యేలు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఊకల్ శ్రీ నాగ సుబ్రహ్మణేశ్వర స్వామి వారిని దర్శించుకున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య..

గీసుకొండ మండలం, ఊకల్ గ్రామంలో శ్రీ నాగ సుబ్రహ్మణేశ్వర స్వామి వారిని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళితో కలిసి ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోగులకు మెరుగైన వైద్యం అందించుటకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత విభాగాల హెచ్ఓడీలతో కలెక్టర్ కులంకషంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంజీఎం ఆస్పత్రికు ప్రతిరోజు సుమారు 2000 మంది అవుట్ పేషెంట్ వస్తున్న దృష్ట్యా ఓపి యూనిట్ను వయోవృద్ధుల వార్డుకు మార్చాలని, వయోవృద్ధుల వార్డును కాకతీయ మెడికల్ కళాశాలలోని పి ఎం ఎస్ ఎస్ వైకు మార్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతమున్న ఓపి వార్డును నవీకరించి రోగులు, అటెండెంట్స్ ల విశ్రాంతి కొరకు ఏర్పాటు చేయాలన్నారు. రోగుల సౌకర్యార్థం ఓపి లో చీటీలు అందించే కౌంటర్ల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారుఈ సమావేశంలో సూపరింటెండెంట్ మురళి, ఆర్ ఎం ఓ లు శ్రీనివాస్, మురళి, శేషు, రేడియాలజీ బయో కెమిస్ట్రీ, పాథాలజీ, రేడియో థెరపీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల హెచ్ ఓ డి లు తదితరులు పాల్గొన్నారు.

# మాతశిశు ఆసుపత్రిలో నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లు అవస్థలు పడుతున్న గర్భిణులు




**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని మాతశిశు ఆసుపత్రిలో పురిటి నొప్పులతో వచ్చే గర్భిణులని కూడా కానికరించకుండ వారితో సాధారణ రోగిలాగ వ్యవహరిస్తున్నారని, మరియు మాతశిశు ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో వుండటం లేదని, రోగికి కానీ పుట్టిన బిడ్డకు గానీ అత్యవసర పరిస్థితుల్లో డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని, ఒకవేళ మీకు అవసరమైతే మాయొక్క ప్రైవేట్ క్లినిక్ లలో డబ్బులు చెల్లించి వైద్యం చేయించుకోండి అని సమాధానాలు ఇస్తున్నారని, వైద్యం కోసం వచ్చే వారు చెబుతున్నారు, అత్యవసర పరిస్థితుల్లో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వలన ఎంతో మంది కాన్పులు కోల్పోయారని, చిన్నపిల్లలు మరియు పుట్టక ముందే పిల్లలు చనిపోతున్నారని, డాక్టర్లు లేకపోవడం వల్ల నర్సులు ప్రథమ చికిత్స చేస్తున్నారని చేబుతున్నారు, మరియు పేషెంట్ తో ఎవరు లోపటికి రావద్దని పేషెంట్ కళ్ళుతిరిగి పడిపోయిన ఎవరు పట్టించుకోరు, మరియు డాక్టర్ రౌండ్ కు వీళ్ళారు, వచ్చే దాక ఆగండని, ఎక్కువ మంది పేషంట్స్ వున్న కూడా డాక్టర్ అందుబాటులో ఉండటం లేదు, డబ్బులు చెల్లిస్తేనే ఇక్కడ వైద్యం అందుతుందని ఆసుపత్రిలో అడ్మిట్ చేస్తామని లేదంటే బెడ్లు ఖాళీ లేవని పేషంట్ల భాదను కూడా చూడటం లేదు, కొందరు కాన్పులోనే బిడ్డలను కోల్పోవడం జరుగుతుంది, మాతాశిశు లో ఎక్కువ శాతం పేదవాళ్ళు వస్తారు, కాబట్టి వారికి ఏమి తెలియదని ఇష్టమొచ్చినట్లు దోచుకుంటున్నారు, వాళ్ళ జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, సోషల్ మీడియా వాలంటీర్ ఎండీ.సోహేల్ తెలిపారు.



# పిసిడబ్ల్యూ న్యూస్ కథనానికి స్పందన

**● అన్నారం రోడ్డులోని డివైడర్ చివరిలో ప్రమాదకరంగా ఉన్న వృక్షం తొలగించాలని వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు**





**తొర్రూరు ప్రతినిధి,సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని అన్నారం రోడ్ లో గల డివైడర్ చివరి ప్రాంతంలో ఒక వృక్షం రోడ్డుకు అడ్డంగా భారీ వాహనాలు లేదా ఆర్టీసీ బస్సులు గాని ప్రమాదాలు జరిగే విధంగా ఉన్న దృశ్యం పి సి డబ్ల్యూ న్యూస్ కెమెరాలో బంధించడం జరిగింది. రాత్రి సమయంలో చెట్టు కనిపించకపోవడం వలన ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చేది. పి సీ డబ్ల్యూ న్యూస్ లో వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందిస్తూ ప్రమాదకరంగా ఉన్న వృక్షాన్ని తొలగించారు. ఆర్టీసీ బస్ డ్రైవర్లు, వాహనదారులు వృక్షాన్ని తొలగించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కి స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 18(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులై, బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారిగా బుధవారం హనుమకొండ జిల్లాకి విచ్చేసిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్లలను పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 18(పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి ప్రభుత్వం మరియు బిజెపి నాయకులు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు కేంద్రంలో ప్రధాన ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా ప్రధాని న త్రేంద్ర మోడీ మరియు అనుచిత వ్యాఖ్యలు చేసిన తన్వీందర్ సింగ్ గారి దిష్టిబొమ్మను అలుగునూర్ చౌరస్తాలో తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరపల్లి రమణారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఎలుక పెల్లి సంపత్ గోప మల్లారెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు రెడ్డి గాని రాజు మాజీ ఎంపీటీసీలు బండారి రమేష్ కొత్త తిరుపతిరెడ్డి గంకిడిలక్ష్మారెడ్డి మామిడి అనిల్ సిరిగినేని కొండలరావుఏపోలు రాము రమేష్ ఆశిక్ పాషా పుట్ట శ్రీనివాస్ కాల్వ మల్లేశం తూముల శ్రీనివాస్ నగునూరి శ్రీనివాస్ మెరుగు మోహన్ రావుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మండల స్థాయిలో క్రీడాకారులకు సెలెక్షన్స్

**- హెడ్ మాస్టర్ విజయపాల్ రెడ్డి**




**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 18( పీసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పీడీ గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో. ఏర్పాటు చేసిన 68వ ఎస్జిఎఫ్ఐ, పీడీ ల సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథి గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ పాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలి అని క్రీడల తో మానసిక ,శారీరక ఉల్లాసం కలుగుతుందని తెలియ జేశారు. అనంతరం మండల స్థాయి క్రీడా సెలెక్షన్స్, 24 సెప్టెంబర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలో 14, నుండి 17, సంవత్సరాల బాల బాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ విభాగం లో ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని మండలంలోని అన్ని ప్రభుత్వ ,ప్రయివేటు ,పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయురాలు భాగ్యశ్రీ, అనిల్ కుమార్, పీడీ లు. సందీప్, శ్రావణి, అజయ్, శ్రీనివాస్, కార్తీక్ పాల్గొన్నారు.

# భాగ్యమ్మ టీచర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్, ఆత్మీయ సోదరు లు సూరి (లేటు) తల్లి అయిన భాగ్యమ్మ టీచర్ మృతి పట్ల సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, అంబేద్కర్ యువజ న సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు బండారి వెంకట రమణ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# నాగార్జున విద్యాలయంలో వ్యాసరచన పోటీలు..

**- సత్యసాయి సేవాసమితి కురవి మండల కన్వీనర్ చిత్తనూరి శ్రీనివాస్**



**కురవి,సెప్టెంబర్ 18:(పిసిడబ్ల్యూ న్యూస్):**సత్యసాయిసేవాసమితి ఆద్వర్యంలో కురవిలోని నాగార్జున విద్యాలయం (నేహాశ్రీ కాన్సెప్ట్ స్కూల్) లో బుదవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయిసేవాసమితి కురవి మండల కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు విద్యతోపాటు విశ్వజ్ఞానాన్ని పెంపొందించుకోవాల న్నారు. పుస్తకాలతోపాటు సమాజాన్ని చదవాలనే ఆకాంక్షను విద్యార్థులలో పెంపొందించే విధంగా బోధన జరగాలన్నారు. సాటిమనిషికి సహాయం చేయాలనే స్వభావం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల కరస్పాండెంట్ రవి, సత్యసాయిసేవాసంస్థల బాద్యులు తిరుమలరావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వ్యాపారులకు కో- ఆపరేటివ్ సొసైటీల ద్వారా మేలు జరగాలి

**• రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అప్జల్ బియ్యాబానీ, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**పెద్దపల్లి టౌన్, 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**నిరుపేద వ్యాపారులకు కో–ఆపరేటివ్ సొసైటీల ద్వారా మేలు జరగాలని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అప్జల్ బియాబానీ, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మ్యూచువల్ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటీ నూతల కార్యాలయాన్ని వీరులు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద వ్యాపారులను ఆర్థికంగా ఆదుకొని వారి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునే దిశగా కార్యక్రమాలు నిర్వహించాలని సొసైటీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మజాహర్ ఖాస్మి, అతిఖుర్ రహమాన్, అబ్దుల్ రహమాన్, పెద్దపెల్లి మ్యాక్స్ అధ్యక్షులు ఎస్ డబ్ల్యూ ఆయాజ్, సాహిద్ అహ్మద్, జమీర్, ఆదిల్ మరియు పి మ్యాక్స్ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి నాయి బ్రాహ్మనులు సిద్ధంకండి

**• నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షులు నడిగోటి రాము**



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 18 (పీసీడబ్ల్యూ న్యూస్):**మండలంలో రానున్న స్థానిక సంస్తాగత ఎన్నికల్లో మొగుళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయి బ్రాహ్మణ సోదరీ సోదరులు పోటీకి ఇప్పటినుండే సిద్ధం కావాలని నాయి బ్రాహ్మణుల సంఘం మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు నడిగోటి రాము పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ. అగ్ర కులాలకు నాయి బ్రాహ్మనుల సత్తాను పరిచయం చేసే సమయం రానున్నదని కత్తెర పట్టిన చేతులకు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో మనకు సాటిలేరంటూ. నాయి బ్రాహ్మణులంటూ చిన్న చూపు చూసేవారికీ చెంపపెట్టు అయ్యేవిదంగా గుర్తింపు పొందాలని కేంద్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల సేవలను గుర్తించడంలో విఫలం అయిందని నేడు అన్ని రంగాల్లోను . నాయి బ్రాహ్మణులు రానిస్తున్నారని, రానున్న సర్పంచ్ ఎన్నికలు మనకు కీలకమని వార్డ్ మెంబెర్ నుండి సర్పంచ్ వరకు ప్రతి గ్రామంలో గెలుపే లక్ష్యంగా పోటీచేయాలని, మనమందరం ఐకమత్యంతో ముందుకుసాగాలని నాయి బ్రాహ్మణులకు విజ్ఞప్తి చేశారు.

# నేటి జూలూసే ముహమ్మది ర్యాలీని, ఆధ్యాత్మిక సదస్సును విజయవంతం చేయండి...

**• జూలూసే ముహమ్మదీ పోస్టర్ ఆవిష్కరించిన ఏసీపీ నరేందర్**

**కరీంనగర్, సెప్టెంబర్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని నేడు గురువారం జూలూసే ముహమ్మదీ శాంతిర్యాలీని (పాదయాత్ర)ను ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు ముంబై బాబా ఫరీద్, ప్రధాన కార్యదర్శి గులాం రబ్బానీ ఖాద్రి శంసి ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. బుధవారం ఏసీపీ కార్యాలయంలో జూలూసే మహమ్మది పోస్టర్ ను నగర ఏసీపీ గోపతి నరేందర్, మర్కజీ మిలాద్ కమిటీ సభ్యులు, మౌలాన నదీముద్దీన్, సుప్రీం జావిద్ తో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా గులాం రబ్బానీ ఖాద్రి మాట్లాడుతూ బొంబాయి స్కూల్లో నేటి ఉదయం నుంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయని అనంతరం శాంతిర్యాలీ పాదయాత్ర ఉంటుందని చెప్పారు. కొంతమంది ప్రజల్లో అపోహలు పుట్టించి తప్పుడు సంత గీతాలు వెళ్లేట్లు కుట్రలు చేస్తున్నారని వాటిని ముస్లిం సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకూడదు అని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నగర నలుమూలల నుంచి కరీంనగర్ జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో ముస్లిం సోదరులు తరలివచ్చి జూలూసే మహమ్మదీ ర్యాలీని, సర్కస్ గ్రౌండ్లో ఆధ్యాత్మిక సదస్సును జల్సాను జయప్రదం చేయాలని కోరారు. ఈ జల్సా కార్యక్రమంలో నాత్ షరీఫ్ కాంటెస్ట్ లో విజేతలైన చిన్నారులకు బహుమతులను పంపిణీ కార్యక్రమం ఆధ్యాత్మిక సదస్సులో చేయనున్నట్లు గులామ్ రబ్బాని తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు సుప్రీం జావిద్, ప్రధాన కార్యదర్శులు గులాం రబ్బానీ ఖాద్రి, ఎవన్ రియల్ ఎస్టేట్ ఎండి అంజద్ ఖాన్ ముజ్జు, రామంచ దర్గా ఖాధిమ్ మహమ్మద్ కరీంఖాన్, మిర్జా అస్మత్ అలీ బేగ్, కాంగ్రెస్ నేత ఎండి ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ వెదురు బొంగుల దినోత్సవం సందర్భంగా పర్యావరణాన్ని కాపాడాలని ర్యాలీ



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ వెదురు బొంగుల దినోత్సవం సందర్భంగా, కరీంనగర్ జిల్లా మేదరి సంఘం ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. వెదురు వస్తువులనే వాడాలని, వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని ఈ సందర్భంగా మేదరి సంఘం నాయకులు కోరారు, మెదరులను సంచార జాతుల జాబితాలో లేక యంబిసి జాబితాలో చేర్చుట, తెలంగాణ మెదరి ఆర్థిక సంస్థకు పాలక వర్గాన్ని నియమిచుట, ప్రభుత్వ వెదురు డిపోలను టైగర్ ప్రాజెక్టుల మూలంగా బంద్ చేసిన వాటిని తిరిగి ప్రారంభించుట, వెదురు వస్తువుల తయ్యారు చేయుటకు నైపుణ్య శిక్షణ యిప్పించుట, బిసి గురుకుల పాఠశాలలో బాల/బాలికలకు ప్రవేశం, మేదరులను 50 సరరాల వయస్సు దాటిన వారికి వృద్ధాప్య ఫించన్, తెలంగాణ రాష్ట్రంలో వెదురు ఇండస్ట్రీలు స్థాపన, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మెదరిలకు, మేదరి ఫైనాన్స్ కార్పొరేషన్ 60 కోట్ల బడ్జెట్ ను కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, బిసి సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, బిసి కమిషన్ చైర్మన్ అయిన జి.నిరంజన్ కి, యం.బి.సి కార్పొరేషన్, యం.డి అలోక్ కుమార్ కు, మా మేదర రాష్ట్ర సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నమన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా మేదర సంఘం నాయకులు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపిరెడ్డి లచ్చయ్య, జిల్లా అధ్యక్షులు మధిరె రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకుల రాజనర్సు, రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలివేరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కూచనపెల్లి గణేష్, నగర అధ్యక్షులు ఏకుల రమేష్, కొత్తపల్లి మండల అధ్యక్షులు మదిరె గంగాధర్, కోశాధికారి వర్ణ రాజు, ప్రచార కార్యదర్శి మొలుగురి కుమారస్వామి, మరియు మేదరి కులస్థులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రోత్సహించడంలో ముందువరుసలో ఉంటాం...

**• సెయింట్ మేరీస్ కరెస్పాండంట్ హెచ్ఎం ఫాదర్ శౌరెడ్డి**



**సుల్తానాబాద్: సెప్టెంబర్18(పిసిడబ్ల్యూ న్యూస్):** చదువులోనే కాదు,క్రీడల్లో కూడా ఎల్లప్పుడూ సెయింట్ మేరీస్ పాఠశాల ముందు వరుసలో నిలుస్తుందని సెయింట్ మేరీస్ కరెస్పాండంట్ హెచ్ఏం ఫాదర్ కాసు శౌరెడ్డి పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 న జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన క్రీడల్లో సెయింట్ మేరీస్ స్కూల్ కి చెందిన విద్యార్థులు మండల జస్వంత్,ఆదిత్యలు లాంగ్ జంప్ లో అత్యుత్తమైన ప్రదర్శన కనబరిచి అండర్ 16 ఇయర్స్ విభాగంలో మొదటి స్థానం సాధించారన్నారు.వీరు ఈనెల 19,20 తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం జరిగినదని హర్షం వ్యక్తం చేశారు.వీరిని సెయింట్ మేరీస్ స్కూల్ కరెస్పాండంట్ హెచ్ఏం ఫాదర్ కాసు శౌరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కే ప్రవీణ్,రాకేష్ లు పూల బొకే లు అందించి అభినందించారు.వీరి తోపాటు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,నాన్ టీచింగ్ స్టాఫ్,విద్యార్థిని విద్యార్థులు అభినందించి, పాల్గొనబోయే క్రీడల కై శుభాకాంక్షలు తెలిపారు.

# కార్ఖాన గడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బోర్ వెల్ సౌకర్యం...



**కరీంనగర్, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్లో ఉన్నటువంటి కర్ఖానగడ్డ ప్రభుత్వ పాఠశాలలో 400 మంది పైగా విద్యార్థులు చదువుతున్నారు మరి అలాంటి సమయంలో నీటి ఇబ్బందులతో కారా?న గడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మరుగుదొడ్ల వినియోగం లేక పాఠశాల ఇతర అవసరల కోసం నిటి కొరతతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గ్రహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ చారి నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మరియు స్థానిక కార్పోరేటర్ నక్క పద్మకృష్ణ దృష్టికి తీసుకుపోవడం వారు వెంటనే స్పందించి నగరపాలక సంస్థ నిధులతో బోర్ వెల్ వేయించడం జరిగింది.మాజీ మేయర్ రవీందర్ సింగ్, మరియు డివిజన్ కార్పోరేటర్ నక్క పద్మ కృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయుల సత్యనారాయణ చారి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంబించారు.ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ సమాజంలో అత్యంత ప్రాధాన్యత విద్యకు అందించవలసిన అవసరం ఉన్నదని, విద్యార్థులకు కనీస సౌకర్యాలు అందించడం మన బాధ్యత అని వారు అన్నారు. పాఠశాలలో అన్ని వసతులు ఉంటేనే విద్యార్థులు చక్కగా తమ విద్య పైన దృష్టి పెట్టి, మంచి ఫలితాలు సాధించాగలరు పాఠశాలలో సరైన సదుపాయాలు ఉన్నప్పుడే ఉపాధ్యాయులు కూడ గుణాత్మకమైన విద్యను అందించాగలరని. దానిలో భాగంగానే పుట్టుకొచ్చింది సరస్వతి ప్రసాదం అది కూడ విద్యార్థుల భవిష్యతును అలోచన చేసి పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అదనపు విద్య సమయంలో ఇంటికి వెళ్ళలనే అలోచన రాకుండ ఉండేందుకు నేను మేయర్ గా ఉన్నప్పుడు రాష్ట్రంలోనే తొలిసారిగా కరీంనగర్ నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మొదలుపెట్టిందే సరస్వతి ప్రసాదం ఆయొక్క కార్యక్రమానికి కూడ ఇదే కరా?న గడ్డ పాఠశాల వేదిక అనందుకు నాకు చాలా సంతోషంగా ఉంది.అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగోజు సత్యనారాయణ చారి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉన్న బోర్ వెల్ ఉందని కానీ ఈరోజు పిల్లల, పాఠశాల ఉపాధ్యాయుల కల ఫలించిందని బోర్ నీరు కూడ సమృద్ధిగా వచ్చిందని వారు అన్నారు. మాకు బోర్ వెల్ సౌకర్యం కల్పించిన మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ కి, స్థానిక కార్పోరేటర్ నక్క పద్మ కృష్ణ కు ధన్యవాదాలు తెలుపుతున్నమని వారు అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కూర రమేశ్, నంది శ్రీనివాస్, సజ్జాద్ ఇప్తేఖార్, దరణికోట ప్రభాకర్ విద్యార్థుల తల్లిదండ్రులు గాలి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పనులు చేయకుండా ప్రజలను పరేషాన్ చేస్తున్న కాంట్రాక్టర్ అల్తాఫ్‌పై చర్యలు తీసుకోండి...

**● కార్పొరేటర్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో మేయర్ కు అమెర్ నగర్ వాసుల వినతి ● సానుకూలంగా స్పందించిన మేయర్.. తక్షణమే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశం**



**కరీంనగర్, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని 47 వ డివిజన్ పరిధిలోని మధు గార్డెన్ వెనుక భాగంలో, మస్జిద్ అహిలే హదీస్ పక్క వీధిలో గల సిసి రోడ్డు నిర్మాణ పనులను చేయకుండా ప్రజలను పరేషాన్ చేస్తున్న మునిసిపల్ కాంట్రాక్టర్ అల్తాఫ్ రెహమాన్ ను బ్లాక్ లిస్టులో పెట్టి చర్యలు తీసుకోవాలని తక్షణమే రోడ్డు నిర్మాణ పనులను రెండు రోజుల్లో ప్రారంభించేలా చొరవ తీసుకోవాలని 47 వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో సంబంధిత కాలనీవాసులు కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు బుధవారం క్యాంపు కార్యాలయంలో ముఖాముఖిగా కలిసి వినతి పత్రం అందజేశారు. రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా రోడ్డుపై కంకర పోసిన, కాంట్రాక్టర్ అల్తాఫ్ రహమాన్ నిర్లక్ష్యంగా వదిలి వేయడంతో, నెలల తరబడి ఈ రెండు గల్లీల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ద్విచక్ర వాహనాలు, అదుపుతప్పి ఇద్దరూ తీవ్ర గాయాల పాలయ్యారని, ఆటోలు రాక వివిధ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న రోగులు ఆసుపత్రికి వెళ్లాలంటే నడవలేక ఆటోలు రాక ఇబ్బంది పడాల్సి వస్తోందని కాంట్రాక్టర్ అల్తాఫ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఈరెండు గల్లీల ప్రజలు రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తాము ప్రమాదాలకు గురవుతున్నామని అనారోగ్యంరీత్యా ఇబ్బంది పడుతున్నామని పలుమార్లు కార్పొరేటర్ శర్ఫుద్దీన్ కు మొర పెట్టుకోగా, ప్రజల విజ్ఞప్తి మేరకు పలుమార్లు సంబంధిత రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ కు ఫోన్ చేస్తే ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని కార్పొరేటర్ షర్ఫుద్దీన్ ఆరోపించారు. సంబంధిత కాలనీ వాసులు సైతం కాంట్రాక్టర్ ను త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని పలుమార్లు అడిగితే అప్పుడు చేస్తా, ఇప్పుడు చేస్తా అంటూ కాలయాపన చేస్తున్నాడని కాలనీవాసులు విమర్శించారు. చేతగాని కాంట్రాక్టర్ ఇలా కావాలని పనులకు టెండర్ వేసి, ఈవిధంగా ప్రజలను అచేతన వ్యవస్థలోకి నెట్టేసి ఇబ్బందుల పాలు చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ అల్తాఫ్ రహమాన్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. కాలనీ వాసుల విజ్ఞప్తిని విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మేయర్ సునీల్ రావు రాబోయే రెండు మూడు రోజుల్లో త్వరితగతిన పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పనులు ప్రారంభించని పక్షంలో కాంట్రాక్టు టెండర్ను రద్దుపరిచేందుకు సైతం వెనకాడబోమని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్, షేక్ అయూబ్ భాజమాల్, రిజ్వాన్ అలీ, ఇర్ఫాన్, అబ్దుల్లా, అబ్దుల్ ఖుద్దూస్, ఖదీర్, జాఫర్, అహ్మద్, సిరాజ్, మౌలానా అబ్దుల్ రహీం, అష్రఫ్, జావిద్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అహింసా, అప్రజాస్వామీక విధానాలపై కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది..

**● కాంగ్రెస్ పెట్టిన భిక్షతో 3 సార్లు ఎంఎల్ఏ అయిన తన్వీందర్ సింగ్ వ్యాఖ్యల వెనుక బిజెపి బడా నేతల ప్రమేయం... ● నరేంద్ర మోడీ అమిత్ షాకు చిత్తశుద్ధి ఉంటే ఆ దోషులను పార్టీ నుండి తొలగించాలి ● మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మా కార్యకర్తలు తుపాకులతో వెంటాడగలరు...**

**కరీంనగర్, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఢిల్లీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీందర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం.. రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బీజేపీ నేత తన్వీవిందర్ సింగ్ బహిరంగ వ్యాఖ్యలు చేసినా ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ప్రధాన మంత్రి మోడీ కానీ, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా కానీ ఈ విషయంలో కనీసం స్పందించలేదు. ఈ విషయాలపై దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నగరంలోని ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టడంతో పాటు మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ..రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు వరసగా తీవ్రమైన వ్యాఖ్యలను చేస్తున్నారు. ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారిపై గత కొద్ది రోజులుగా బీజేపీ, శివసేనా నాయకులు చేస్తున్న ప్రకటనలు, హింస ను ప్రేరేపించే విదంగా ఉన్న ప్రసంగాలు ప్రజాస్వామిక దేశంలో ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉంది. శివసేన ఎంపీ ఒకరు రాహుల్ గాంధీ నాలుక కోస్తే 11 లక్షల రూపాయలు బహుమానం ఇస్తానని ప్రకటించారు. బీజేపీకి చెందిన (పంజాబ్ ) కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టు రాహుల్ గాంధీ అతిపెద్ద టెర్రరిస్ట్ అని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీకి చెందిన మాజీ ఎమ్మెల్యే తన్వీందర్ సింగ్ రాహుల్ గాంధీ కి వారి నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతే పడుతుందని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఒక ప్రజాస్వామ్య వాదిగా ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తున్న రాహుల్ గాంధి గారిపై బీజేపీ బెదిరింపులకు, మానసిక దాడికి దిగుతుంది. వాళ్లు ఎన్ని రకాలుగా బెదిరింపులకు పాల్పడిన రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పని చేయడానికి వెనకాడదు. భయపడేది లేదు..కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రాహుల్ గాంధీకి అండగా ఉండి బీజేపీ, అహింస విడనాలపైన అప్రజాస్వామిక విధానాలపై నిరంతర పోరాటం చేయాలి. బీజేపీ కి ప్రధాని మోదికి, హోమ్ శాఖ మంత్రి అమిత్షా కు రాజ్యాంగంపైన చట్టలపైన చిత్తశుద్ధి, నమ్మకం ఉంటే, వ్యవస్థలను సజావుగా నడపాలన్న విజ్ఞత ఉంటే ఈ ముగ్గురు దోషులను పార్టీ నుంచి బహిష్కరించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.. లేకపోతే రాహుల్ గాంధీకి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సు చైర్మన్,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి కోమటిరెడ్డి, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, రహమత్ హుస్సేన్, సమద్ నవాబ్, అబ్దుల్ రహమాన్, ఆకారపు భాస్కర్ రెడ్డి, చర్ల పద్మ, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్ ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి ,లింగంపల్లి బాబు ,కుర్ర పోచయ్య ,హైమద్ అలీ ,కర్ర రాజశేఖర్ ,ముస్తాక్, ములకల ప్రవీణ్ ,సలీముద్దీన్, గంట శ్రీనివాస్ ,విక్టర్, వంగల విద్యాసాగర్, నిహాల్, కామ్ రెడ్డి రామ్ రెడ్డి, అహ్మద్ ,హర్ష మల్లేశం ,పాడిశెట్టి భూమయ్య, మాదాసు శ్రీనివాస్ ,మూల జైపాల్, బషీర్ ,అమీర్, అజీమ్,మాలోతూ మహాలక్ష్మి, ఉరడి లతా, షబానా మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# పైలం పిలగా సినిమాను ఆదరించండి

**- కరీంనగర్ బిడ్డలుగా "పైలం పిలగా" సినిమాతో 20న మీ ముందుకు వస్తున్నాం**






**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 18(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ హీరో.. కరీంనగర్ డైరెక్టర్.. కరీంనగర్ ప్రొడ్యూసర్ ల కలయికతో పైలం పిలగా సినిమా రూపుదిద్దుకుంది. ఈనెల 20న రిలీజ్ కాబోతున్న " పైలం పిల్లగా" సినిమాను ఆదరించండి.... కరీంనగర్ కలామతల్లి బిడ్డలను ఎంకరేజ్ చేయండి..మీడియా సమావేశంలో సినిమా డైరెక్టర్, ప్రొడ్యూసర్ ఆనంద్ గుర్రం , రామకృష్ణ, హీరో సాయి తేజ కల్వకోట. కరీంనగర్ హీరో నటించిన, కరీంనగర్ డైరెక్టర్ తో , కరీంనగర్ ప్రొడ్యూసర్ చే కరీంనగర్ లోనే షూటింగ్ జరుపుకున్న సినిమా, - పైలం పిలగా తెలుగు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 20న ఘనంగా విడుదలవుతోందని సినిమా డైరెక్టర్ ఆనంద్ గుర్రం తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్లోని ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో డైరెక్టర్ ఆనంద్ గుర్రం హీరో సాయి తేజ కల్వకోట , నటుడు ప్రణవ్ సోను , గీత రచయిత చంద్రమౌళి, నిర్మాత రామకృష్ణ లు మాట్లాడారు.హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ బ్యానర్ పై 'పైలం పిలగా' సినిమాను నిర్మించడం జరిగిందన్నారు. ఈ సినిమాలో ఇప్పటికే రిలీజ్ అయిన మూడు పాటలు ట్రేండింగ్ లో నడుస్తున్నాయన్నారు. ఇటీవల రిలీజ్ అయిన టీజర్ కి, ట్రైలర్ కి మంచి స్పందన వచ్చిందని, చిన్న సినిమా అయినా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిందన్నారు. ముఖ్యమైన కథాంశంతో , ఆసక్తికరమైన సన్నివేశాలతో పైలం పిలగా సినిమా హాస్యభరిత వ్యంగ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. సినిమాలోసాయి తేజ కల్వకోట, పావని కరణం జంటగా నటించారన్నారు. . చిత్రంలోని పాటలను, ట్రైలర్ లను ప్రముఖ దర్శకులు శేఖర్ కమ్ముల, హరీష్ శంకర్, వెంకటేష్ లు లాంచ్ చేసి, సినిమా యూనిట్ ను అభినందించారని తెలిపారు. సినిమా టీజర్ ట్రైలర్ ను చూసిన హీరోనందమూరి బాలకృష్ణ తెలంగాణ యాసలోని డైలాగ్స్ కి ఫిదా అయ్యి సినిమా యూనిట్ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారన్నారు. వందకు పైగా యాడ్స్ ఫిలిమ్స్ చేసిన ఆనంద్ గుర్రం దర్శకత్వంలో వస్తున్న చిత్రం "పైలం పిలగా"నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్, వంటి టాలీవుడ్, బాలీవుడ్ అగ్రనటులతో సహా వందకి పైగా యాడ్ ఫిలిమ్స్ కి దర్శకత్వం వహించిన ఆనంద్ గుర్రం దర్శకత్వం లో వస్తోన్న మొదటి చిత్రం 'పైలం పిలగా' విడుదలకు సిద్ధమవుతోంది. హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ బ్యానర్ పై రామకృష్ణ బొద్దుల, ఎస్.కే. శ్రీనివాస్ నిర్మించిన ఈ చిత్రం లో డబ్బింగ్ జానకి, చిత్రం శీను, మిర్చి కిరణ్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. యశ్వంత్ నాగ్ ఆరు అద్భుతమైన పాటలతో మెలోడియస్ సంగీతాన్ని అందించారు. కెమెరా సందీప్ బద్దుల, ఎడిటింగ్ రవితేజ, శైలేష్ దారేకర్, స్టైలిస్ట్ హారిక పొట్ట, లిరిక్స్ ఆనంద్ గుర్రం, అక్కల చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సంతోష్ ఒడ్నాల పనిచేసిన ఈ చిత్రానికి రవి వాషింగ్టన్, కృష్ణ మసునూరి, విజయ్ గోపు సహా నిర్మాతలుగా వ్యవహరించారు.

# గుండ్లపల్లి మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలను మానకొండూర్‌కు తరలింపు






**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 18(పీసీడబ్ల్యూ.న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి లోని మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలను త్వరలో మానకొండూరుకు మార్చుకున్నట్టు ప్రిన్సిపాల్ నవీన తెలిపారు. ప్రస్తుతం ఉంటున్న స్కూల్ బిల్డింగ్ లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పై అధికారుల దృష్టికి ప్రిన్సిపల్ తీసుకెళ్లారు... స్కూల్ మార్చుటకు శాంక్షన్ లెటర్ వచ్చినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.. మొన్న తమ స్కూల్లో అన్నంలో పురుగు వచ్చిందని వార్త అవస్థమని చెప్పారు.. స్కూలు మార్చుట లో స్కూల్ బిల్డింగ్ ఓనర్ తమను పరోక్షంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ఇబ్బందులకు చేసిన విద్యార్థుల మంచి కోసమే వాళ్ళ అనుకూలంగా కాడికి మార్చుటకు తమ కృషి చేస్తామని తెలిపారు.

# తల్లి బిడ్డల క్షేమమే ఐసిడిఎస్ లక్ష్యం

**- తాళ్లమడ అంగన్వాడిలో సామూహిక సీమంతాలు: సూపర్వైజర్ శ్రీదేవి**





**దమ్మపేట, సెప్టెంబర్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు ఎక్కువగా తీసుకోవాలని మల్కారం సూపర్వైజర్ శ్రీదేవి సూచించారు. సెప్టెంబర్ మాసంలో ఒకటి నుండి 30వ తేదీ వరకు జరుపుకునే పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. దమ్మపేట మండలంలోని మల్కారం సెక్టార్ పరిధిలోని తాళ్ల మడ అంగన్వాడి సెంటర్ లో గర్భవతులకు సామూహిక సీమంతా లు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ...పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఎక్కువగా పోషకాలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి సెంటర్ ద్వారా అందించే బాలామృతం పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# బదిలీపై వచ్చిన ప్రిన్సిపాల్‌కు ఉపాధ్యాయుల బృందం సన్మానం



**చిట్యాల, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల, (మోడల్ స్కూల్, కళాశాల) ఇంచార్జ్ ప్రిన్సిపల్ గా మేకల రమేష్. బదిలీపై వచ్చారు, ఈ సందర్భంగా పాఠశాల కళాశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి జోష్ణ దేవి, జి, ధనలక్ష్మి , డి,వాణి,దివ్య శివ వీర ప్రసాద్, సమీరా నిషాత్, ,రవీందర్, అయోషాతబ్బషుమ్ , వెంకటేశ్వర్లు, రాజు , ఎండి కలీమ్ పాషా, డి, శ్రీకాంత్, మదునయ్య, ఫిజికల్ డైరెక్టర్ జంగపల్లి సమ్మయ్య, విద్యార్థులు పాల్గొని. అభినందనలు తెలిపారు.

# ఆరేల్లి వెంకటి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు...



**మంథని, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు రామగిరి మండల పరిషత్తు తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క- కొమురయ్య వారి తండ్రి ఆరేల్లి వెంకటి దశదినకర్మ కార్యక్రమం లో హాజరైన రామగిరి మండల కాంగ్రెసు నాయకులు... మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీను, రామగిరి మండల కాంగ్రెసు ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, అజీమ్ ఖాన్ సీనియర్ నాయకులు,చింతపట్ల నాగరాజు, సిద్ధం రాము, మోత్కూరి అవినాష్ ,మార్కొండ సంతోష్, కుంట చక్రవర్తి,బండి సంపత్,పంజల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న ఘటన మొగుళ్లపల్లి ఎస్సై బొరగల అశోక్ అందించిన సమాచారం మేరకు. మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామ శివారులోని పెద్దవాగు నుండి. అక్రమంగా ఇసుకను తరలిస్తునట్లు నమ్మదగిన సమాచారం మేరకు. ఎస్సై ఘటన స్థలానికి వెళ్లగా. గమనించిన ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లు నంబర్ ప్లేట్ లేని రెండు ఇసుక ట్రాక్టర్లను అక్కడే డ్రైవర్లు వదిలి పారిపోవడం జరిగిందని. పారిపోయిన వారి వివరాలు విచారించగ హనుమకొండ జిల్లా నడికూడ మండలం, వరికోల్ గ్రామానికి చెందిన గడ్డం కిరణ్, దొగ్గెల వీరన్న, అని తెలిసిందని పట్టుబడిన రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని. ఎస్సై బొరగల అశోక్ తెలియజేశారు.

# టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను గజమాలతో సన్మానించిన టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు

**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులుగా నియామకమై, బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా వరంగల్ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను, టి పి సి సి లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట లీగల్ సెల్ నాయకులు, రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు పాముకాటుతో కూలి మృతి

**తొర్రూరు ప్రతినిధి,సెప్టెంబర్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా,తొర్రూర్ మండలంని దుబ్బ తండా పరిధిలోని మంగళ్ సాయి తండాలో జాటోతు బిచ్చ తండ్రి పేరు లింబ 50 సంవత్సరాలు, కూలి,అనువతడు తన ఇంట్లో పని చేసుకుంటున్న సమయంలో ఉదయం 6:30 గంటల సమయంలో ప్రమాదవశాత్తు పాము కాటు గురై చికిత్స పొందుతూ మహబూబాబాద్ లోని ఏరియా హాస్పిటల్ లో ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో చనిపోయినా డని ఒక ప్రకటన ద్వారా తొర్రూర్ ఎస్సై ఉపేందర్ తెలిపారు. మృతునికి వివాహం కాలేదని అన్నారు.మృతి అన్న కొడుకు రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగినదని పేర్కొన్నారు.

## వెలిచాల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తమ గ్రామం పాలనాపరంగా అనేక సమస్యలు ఎదుర్కొంటుందని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి...



**రామడుగు, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని వెలిచాల గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న ఇందిరా నగర్ కాలనీ తో కలిపి గుడ్డేలుగులపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం వెలిచాల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తమ గ్రామం పాలనపరంగా అనేక సమస్యలు ఎదుర్కొంటుందని అన్నారు. ప్రతి చిన్న సమస్య పరిష్కారానికి వె లిచాల గ్రామపంచాయతీకి వెళ్ళడం జరుగుతుందని దీంతో మూడు కిలోమీటర్లు ప్రజలు నడవాలిస్తుందని వాపోయారు.. ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటుకు కావాల్సిన అన్ని అర్హతలు తమ గ్రామానికి ఉన్నాయని, వెంటనే ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే దీనిపై సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఇంద్ర నగర్ కాలనీ డెవలపర్స్ అసోసియేషన్ , మున్నూరు కాపు సంఘం రజక సంఘం సభ్యులతో పాటు గుడ్డేలుగులపల్లి గ్రామస్తులు వినతిపత్రంఇచ్చినారు.

# రాహుల్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించం: ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 18 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోకసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇక నుంచి తాము సహించబోమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాహుల్ గాంధీ పై బీజేపీ మాజీ శాసనసభ్యుడు తన్వీదర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ బయటకు వస్తే బయటకు వస్తే చంపేస్తామని, ఇందిరా గాంధీకి పట్టిన గతే రాహుల్ గాంధీకి పడుతుందని బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవనిగా పరిగణించాలని ఆయన పేర్కొన్నారు. హింసను ప్రేరేపించేలా నేరపూరిత వ్యాఖ్యలు చేసిన తన్వీదర్ సింగ్ పై ఇప్పటి వరకు చర్యలు తీసుకోక పోవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాలు స్పందించకపోవడం, కేంద్రంగాని, బీజేపీ అధిష్టానం గాని తన్వీదర్ సింగ్ పై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నేతలు కొందరు పథకం ప్రకారం రాహుల్ గాంధీపై తప్పుడు ప్రచారం సాగిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. ఇక ముందు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని ఆయన మరోమారు హెచ్చరించారు.



# హనుమకొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్

**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ అంబేద్కర్ సెంటర్ ఏఐసీసీ, టీ.పీసీసీ ఆదేశాల మేరకు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బీజేపీ నేతలు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవ నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ.. బిసి బిడ్డ మా అందరి ఆప్తుడు మహేష్ కుమార్ గౌడ్ కి పీసీసీ అధ్యక్షులుగా అధినేత అవ్వడం చాలా సంతోషకరమన్నారు. 10ఏళ్ళు ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్న తీసుకొని గొప్ప కుటుంబం.గాంధీ కుటుంబం మొత్తం కూడా దేశం కోసం ప్రాణాత్యాగాలు చేసింది. రాహుల్ గాంధీ అన్నివర్గాల ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకోవాలని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జూడో యాత్ర చేసిన ఏకైక ననేత రాహుల్ గాంధీ. బీజేపీ నేతల వివాదాస్ప వాక్యాలపై హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నా.. దేశాకోసం ప్రాణాత్యాగాలు చేసే కుటుంబాన్ని టెర్రరిస్ట్ గా మాట్లాడే నాయకులకు సిగ్గుందా.. మా కార్యాకర్తల ప్రతిసారి సహనం పాటించడం కుదరదు. రాహుల్ గాంధీ కి దేశ ప్రజల్లో వస్తున్న ప్రజాదరణ పట్ల నరేంద్ర మోడీ,



అమిత్ షా లు చేస్తున్న కుట్రా...ప్రతి కాంగ్రెస్ సైనికులం రాహుల్ గాంధీ ప్రాణానికి అండగా ఉంటాం.. తీవ్రవాదులలాగా బీజేపీ నేతలు మాట్లాడుతుంటే ప్రధాని, హెూమ్ మంత్రి చోద్యం చూసు_న్నారు. ఈనాడు రాహుల్ గాంధీ ఆషామాషీ వ్యక్తి కాదు, దేశ ప్రజలు ఒక ప్రధానమంత్రి కావాలని చూస్తున్న నేతను పట్టుకుని నాలుక కోస్తా, టెర్రరిస్ట్ గా సంభోదిస్తే సహించేది లేదు. ఆనాడు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వాళ్ళ సొంత ప్రయోజనాల కోసం కానీ,పార్టీ ప్రయోనాల కోసం కానీ మరణించలేదు. దేశ ప్రయోజనాల దృష్ట్యా,దేశ భద్రత దృష్ట్యా, దేశంలో తీవ్రవాదం రూపు మాపాలనే చర్యలో త్రివ్రవాదుల చేతులో హత్యకా బడినారు. ఆనాడు ఈ దేశానికే ఒక సంపన్న కుటుంబంగా ఉండి దేశం కోసం ప్రాణత్యాగలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీది. అగర్భ శ్రీమంతుడిగా ఉండికూడా దేశ స్వతంత్ర పోరాటంలో దేశంలో ఎవరులేని విధంగా 16ఏళ్ళు దేశంకోసం జైలు జీవితం గడిపారు. ప్రధాని మోడీ ఏ రోజైన దేశంకోసం జైలుకు వెళ్లిన దాఖలాలు ఉన్నాయా, కనీసం నీ ఇంట్లో కుక్క అయిన ప్రాణ త్యాగం చేసిందా.. ఇలాంటి నేతలు చరిత్రను మరిపి ంచే చర్యలు చేస్తున్నా రు. దేశంలో రాహుల్ కి వస్తున్న ఆదరణ జీర్ణించుకోలేక బీజేపీ పార్టీ చేస్తున్న కుట్రలు భాగమే అన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మేయర్ గుండు సుధారాణి, పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ఎమ్మెల్యే లు రేవూరి, గండ్ర సత్యనారాయణ రావు , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగెం మండలంలో కొండా వర్గానికి షాక్

- సంగెం మండలం కాంగ్రెస్ పార్టీలో.. బగ్గు మంటున్న వర్గపోరు..!
- నువ్వా.... నేనా.... అంటున్న సీనియర్, జూనియర్ కాంగ్రెస్ లీడర్లు
- కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లే విధంగా ప్రవర్తిస్తే ఇదే పరిహారం
- సీనియర్ కాంగ్రెస్ నాయకులను సస్పెండ్ చేసిన మండల అధ్యక్షులు చోల్లేటి మాదవరెడ్డి

**సంగెం,సెప్టెంబర్18(పిసిడబ్ల్యూ న్యూస్):**సంగెం మండల కేంద్రంలో ఈ మధ్యన కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లే విధంగా సీనియర్ నాయకులు ప్రవర్తిస్తున్నారని మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. సోమవారం రోజున తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ నాయకులు ఐన కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా సెక్రటరీ మందాటి లక్ష్మారెడ్డి,సంగెం మండల కేంద్రానికి చెందిన వరంగల్ జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు మెట్టుపల్లి ఏలీయా ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లుగా తెలిపారు.



WARANGAL DISTRICT CONGRESS COMMITTEE

Errabelli Swarna
President
Former Mayor, Warangal

తేది : 17-09-2024

[illegible]


# 2-7-81/1, Excise Colony, Hanumakonda, Warangal, Telangana - 506 001.
Ph: 0870-2986272, Mobile: +91 9701 999 599

మాదవరెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్‌కీ నష్టం వాటిల్లే విధంగా ప్రవర్తిస్తూన్నా ఏలీయా,లక్ష్మారెడ్డి,పై క్రమశిక్షణ చర్యలు క్రింద జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్



రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారి చేశామని లెటర్ ఫ్యాడ్ తో ప్రతీక విలేకరుల ముందు చూపెట్టడం జరిగినది.ఈ రోజు నుండి కాంగ్రెస్‌కి వారికి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. పరకాల అధికార ప్రతినిధి జనగాం రమేష్ గౌడ్, మండల వర్కింగ్ ప్రేసిడెంట్ మెట్టుపల్లి రమేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు(ఏ.పి.ఆర్),సంగెం మండల మాజీ సర్పంచ్ కందగట్ల నరహరి,మండల మహిళా అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్యారాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అప్పాలా కవిత, ఆశాలపల్లి మాజీ సర్పంచ్ బొల్లెబోయిన కిషోర్ యాదవ్, వెంకటాపురం మాజీ సర్పంచ్ విలాసాగరం వెంకటేశ్వర్లు, నాయకులు పులి సాంబయ్య,గుండేటి రాజు,గుండేటి శ్రీకర్,తదితరులు పాల్గొన్నారు.

# గర్మిల్లపెల్లిలో విష జ్వరాలపై పిసిడబ్ల్యూ న్యూస్ కథనానికి స్పందించిన వైద్యాధికారులు



PCW తెలుగు దినపత్రిక

జ్వరంతో మహిళ మృతి

- పరిశుభ్రత కరువైన గర్మిళ్ళపల్లి

[illegible]

epaper.pcwnews.in - Date: 18 Sep 2024 - Page 4
PCW News Broadcasting Pvt Ltd

**టేకుమట్ల, సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం గరిమెళ్ళపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా గ్రామంలోని ప్రజలు జ్వరాలతో అల్లాడుతున్నారు. ఈ క్రమంలో ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిల్లపల్లి గ్రామానికి చెందిన రేణిగుంట్ల సారమ్మ (56)కు తీవ్రంగా జ్వరం రావడంతో మొదట పరకాల లోని



ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందించిన, మెరుగు కాకపోవడంతో మరింత మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ప్రైవేట్ హాస్పిటల్ తరలించి చికిత్స అందించిన, ఏమాత్రం మెరుగుపడకపోవటంతో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామాల్లో మెరుగైన వైద్య సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రత ఉంటే.. సారమ్మ బతికి ఉండేదని వారు వాపోయారు. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సౌకర్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కథనంతో 'గరిమెళ్ళపల్లి లో జ్వరంతో మహిళ మృతి" సోమవారం పిసిడబ్ల్యూ న్యూస్ లో ప్రచురించిన విషయం విధితమే. పిసిడబ్ల్యూ న్యూస్ పత్రిక కథనానికి స్పందించిన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు బుధవారం వైద్య బృందంతో కలిసి గరిమిళ్ళపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో గ్రామ ప్రజలకు వైద్యం అందుతున్న తీరు పై ఆరా తీశారు. గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశాజ్యోతి ఆదేశం మేరకు సిబ్బంది అప్రమత్తమై గరిమెళ్ళపల్లి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరం వచ్చిన బాధితులకు తక్షణ వైద్యంగా టాబ్లెట్స్ పంపిణీ చేశారు. అనంతరం జిల్లా వైద్యాధికారులు మాట్లాడుతూ.. సీజన్ వాదులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా ఇంటి పరిసరాలలో రోడ్డుకి ఇరువైపులా పరిసరాలను ప్రతిరోజు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నేడు (గురువారం) గరిమెళ్ళ పెల్లిలో వైద్య బృందంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు తగిన పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రతి ఒక్కరు రావాలని సూచించారు. జిల్లా వైద్యాధికారుల వెంట డాక్టర్ ఆశాజ్యోతి. డిస్టిక్ ఆఫీసర్ హాలీం.సతీష్, జమురుద్దీన్, విజయలక్ష్మి, కృష్ణారెడ్డి, ఏఎన్ఎం మంజుల, ఆశ వర్కర్ స్వప్న ఉన్నారు.



# కన్నడ చిత్రంలోనూ.. వేధింపులు

## - నటి నీతూశెట్టి ఆరోపణలతో కలకలం

మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపుల గురించి జస్టిస్ హేమ కమిటీ రూపొందించిన రిపోర్ట్ ఇప్పుడు అన్ని భాషల్లోనూ కలకలం రేపుతోంది. ఈనేపథ్యంలోనే కన్నడ చిత్ర పరిశ్రమలోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని నటి నీతూశెట్టి షాకింగ్ ఆరోపణలు చేశారు. తాజాగా ఓ జాతీయ మీడియాతో మాట్లాడిన ఆమె కొన్ని కీలక విషయాలు బయటపెట్టారు. కన్నడ చిత్రపరిశ్రమలోనూ మహిళలు వేధింపులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. వాటిని బయటకు రానివ్వరు. గతంలో ఒక నిర్మాత నాతో ఇబ్బందికరంగా ప్రవర్తించాడు. సినిమా చర్చలో భాగంగా ఆయన్ని కలిశాను. సినిమా గురించి పక్కన పెట్టి హాలీడే కోసం తనతో గోవాకు రమ్మని పిలిచాడు అని నీతూశెట్టి ఆరోపించారు. 'కన్నడ చిత్ర పరిశ్రమలో నటించిన ఏ నటినైనా అడగండి. వాళ్ల దగ్గర చెప్పడానికి తప్పకుండా ఒక వేధింపుల కథ ఉంటుంది' అని మరో నటి ఆరోపించారు. అయితే తాను ఎవరి వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నది చెప్పాలనుకోవడం లేదన్నారు. జస్టిస్ హేమ కమిటీ వంటి కమిటీలు అన్నిచోట్లా ఉండాలని, అప్పుడే ఎన్నో విషయాలు వెలుగులోకి వస్తాయని ఆమె వివరించారు. దాదాపు ఏడేళ్లపాటు శ్రమించి జస్టిస్ హేమ కమిటీ ఈ నివేదికను సిద్ధం చేసింది. మలయాళ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం తదితర అంశాలను అధ్యయనం చేసిన కమిటీ.. కాస్టింగ్ కౌచ్ మొదలు వివక్ష వరకు మాలీవుడ్‌లో మహిళలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఈ నివేదికలో వెల్లడించిన పలు



అంశాలు అంతటా తీవ్ర చర్చకు దారి తీశాయి. ఈనేపథ్యంలోనే నటీమణులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయనే అంశాలు తెలుసుకోవడంపై పలు చిత్ర పరిశ్రమలు దృష్టిపెట్టాయి. ఇటీవల కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆ పరిశ్రమకు చెందిన తారలతో సమావేశం నిర్వహించి వారికి ఎలాంటి పరిస్థితులు ఉన్నాయనే విషయాన్ని అడిగి తెలుసుకుంది.

# పూనం కౌర్ ఆరోపణలపై ఫిలిం చాంబర్ స్పందన

## - నేరుగా లేదా..మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచన




గత రెండు రోజులుగా జానీ మాస్టర్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి జానీ మాస్టర్ మీద ఆరోపణలు రాగానే వివాదం తేలే వరకు అతన్ని డాన్సర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని ఫెడరేషన్‌ను ఆదేశించామని అన్నారు. తాజాగా.. ఫిలిం ఛాంబర్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. మహిళల భద్రత విషయంలో టాలీవుడ్ మిగతా చిత్ర పరిశ్రమల కంటే ఎంతో ముందుందని, వర్క్ ప్లేస్ లో అమ్మాయిలకు వేధింపులు ఉంటే ఖచ్చితంగా ఎంత పెద్దవారినైనా మేము విచారిస్తాం అన్నారు. పూనమ్ కౌర్ కమిటీలో రిపోర్ట్ చేయకుండా.. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఉపయోగం లేదని, వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరికి ఎంత ఇన్ ఫ్లూయెన్స్ ఉన్నా.. కమిటీ విచారణ మాత్రం న్యాయబద్ధంగా జరుగుతుందన్నారు. ప్రభుత్వ తరపునుంచి గైడ్ లైన్స్ వస్తే కమిటీకి మరింత బలం చేకూరుతుందన్నారు. ఇదిలాఉండగా.. లైంగిక వేధింపులు ఎదుర్కొన్న వారు,ఎదుర్కొంటున్న వారు టీఎఫ్‌సీసీకి ఎనీ టైం ఫిర్యాదు చేయాలని ఒక ప్రకటనలో పేర్కొంది. హైదరాబాద్ తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీసు వద్ద ఉదయం 6గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కంప్లైంట్ బాక్స్ అందుబాటులో ఉంటుందని పేర్కొంది. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, డి.రామానాయుడు బిల్డింగ్ కాంప్లెక్స్, ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ – 500096 చిరునామాకు పోస్టుద్వారా అయినా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. ఫోన్ నంబరు : 98499 72280కు ఫిర్యాదు ఇవ్వొచ్చని విజ్ఞప్తి చేసింది.

# దేవర.. రామాయణం స్ఫూర్తితో తీసారేమో...




## ట్రైలర్ చూసి అంచనా వేసిన రచయిత పరుచూరి

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా 27న ప్రపంచవ్యాప్తంగా అది ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల విడుదలైన దీని ట్రైలర్ మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. తాజాగా ఈ ట్రైలర్‌పై ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడారు. 'దేవర' టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతూ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. 'రావణాసురుడి కోసం రాముడు సముద్రాన్ని దాటిన ఘట్టాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇందులో కొన్ని సన్నివేశాలు రూపొందించారేమో అని అనిపించింది. రాముడు సముద్రాన్ని దాటినట్లు 'దేవర'లోనూ ఎన్టీఆర్ పడవపై నిల్చొని సముద్రాన్ని దాటుతున్నట్లు చూపించారు. సముద్ర తీరప్రాంతం నేపథ్యంలో ఇది రానుంది. ఇందులో మా చిన్నరామయ్య (ఎన్టీఆర్) పాత్రలో గమ్మత్తులు ఉన్నట్లు అర్థమవుతోంది. దేవర, భైరవగా కనిపించ నున్నాడు. దేవర అంటే హీరో అని అర్థమవుతోంది. మరి భైరవ విలన్ వైపు ఉంటాడేమో అనిపించింది. అలానే హీరోయిన్‌తో సరదాగా, అమాయకత్వంగా మాట్లాడడం చూస్తే.. కొరటాల శివ తన స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకుల ఆలోచనలతో ఆడుకోవడం ఖాయం అనిపిస్తుంది. 'రక్తంతో సముద్రం ఎరుపెక్కే కథ..' అని అన్నారు. అంటే సముద్రంలోనే యుద్ధం జరుగుతుందని ఓ డైలాగుతో చెప్పారు. 'మనిషికి బతికేంత ధైర్యం చాలు.. చంపేంత కాదు' అని డైలాగ్ ఉంది. ఈ డైలాగుతో ఎన్నో ఆలోచనలు కలిగించారు. 'దేవరని చంపాలంటే సరైన సమయమే కాదు.. సరైన ఆయుధమూ దొరకాలి' అన్నారు. రామాయణంలోనూ రాముడు ఎన్నో బాణాలు ఉపయోగించాడు. అలానే ఇందులోనూ ఎన్నో ఆయుధాలు ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఇందులోని ప్రతీ అంశం రామాయణాన్ని పోలి ఉంటుందనిపిస్తుంది' అని పరుచూరి గోపాలకృష్ణ అన్నారు 'దేవర' సూపర్ హిట్ అవ్వాలని ఆయన కోరుకున్నారు.

# తెలుగు మూవీతో కరీనా ఎంట్రీ ?



సినీ పరిశ్రమలో దాదాపు 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు నటి కరీనా కపూర్ .కెరీర్ ఆరంభం నుంచి బాలీవుడ్‌లోనే ఉన్న ఆమె ప్రస్తుతం దక్షిణాది సినిమాల్లోనూ నటించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె ఓ భారీ ప్రాజెక్ట్ కోసం సంతకం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. భారతీయ చిత్ర పరిశ్రమలో మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఓ ప్రతిష్టాత్మక మూవీలో కరీనాకపూర్ భాగమయ్యారంటూ బీటౌన్‌లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈనేపథ్యంలోనే ప్రభాస్ 'స్పిరిట్' , మహేశ్ బాబు, రాజమౌళి ప్రాజెక్టులు తెరపైకి వచ్చాయి. ఆ రెండు చిత్రాల్లో ఒక దాని కోసం ఆమె సైన్ చేశారని టాక్. ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్'. సుమారు రూ.500 కోట్ల భారీ బ్జడెట్‌తో యాక్షన్ డ్రామాగా సిద్ధం కానుంది. ప్రభాస్ తొలిసారి పోలీస్ పాత్రలో అలరించనున్నారు. ఈ ఏడాది చివరిలో ఈ సినిమా షూటింగ్ మొదలుపెట్టే అవకాశం ఉంది. 2026లో విడుదల కానుంది. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా కరీనాకపూర్ కనిపించనున్నారని.. విలన్‌గా ఆమె భర్త, నటుడు సైఫ్ అలీఖాన్ నటించనున్నారని నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈమేరకు చర్చలు జరిగాయని సమాచారం. దీనిపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. భారీ బ్జడెట్‌తో ప్రతిష్టాత్మకంగా దీనిని సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే ఇది సెట్స్ పైకి వెళ్లనుంది. 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఈ చిత్రంలో కరీనాకపూర్ నటించనున్నారని.. ఇప్పటికే చిత్రబృందం ఆమెను సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. రాజమౌళి సినిమా కావడంతో కరీనా కూడా వెంటనే ఓకే చెప్పారని టాక్. ఈ వార్తలపై నటి టీమ్ నుంచి ఏ విధమైన స్పందన రాలేదు.

# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా మ్యాడ్




సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం మ్యాడ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీకి సీక్వెల్ మ్యాడ్ స్క్వేర్ వస్తుందని తెలిసిందే. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్‌లో సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ చొక్కా, లుంగీలో స్టైలిష్‌గా కనిపిస్తూ..బాయ్స్ మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో తిరిగొస్తున్నట్టు ఫస్ట్ లుక్ చెప్పకనే చెబుతోంది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్‌ను ఈనెల 20న విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు. సీక్వెల్‌కు కూడా కల్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫస్ట్ పార్టులోశ్రీగౌరి ప్రియా రెడ్డి, అనంతికా సనిల్‌కుమార్, గోపికా ఉద్యన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. మరి సీక్వెల్‌లో ఎవరెవరు సందడి చేయబోతున్నారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని నాగవంశీ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై హారికా సూర్యదేవర, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు.

# చిత్ర పరిశ్రమలో విషాదం.. ప్రముఖ నటి మృతి



చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. దక్షిణాది అలనాటి నటి సీఐడీ శకుంతల కన్నుమూశారు. ప్రస్తుతం ఆమె వయసు 84. ఛాతి నొప్పితో బాధపడుతున్న ఆమె నిన్న సాయంత్రం బెంగళూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న అభిమానులు, పలువురు సినీ సెలబ్రిటీలు నటి మృతిపై సంతాపం వ్యక్తం చేస్తున్నారు.కాగా, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళం భాషల్లో దాదాపు 600కిపైగా సినిమాల్లో నటించారు. లెజెండరీ నటులు ఎంజీఆర్, శివాజీ వంటి వారితో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. తెలుగులో బుద్ధిమంతుడు, నేను మనిషేనే వంటి సినిమాల్లో కనిపించారు. సినిమాల్లోనే కాదు పలు సీరియల్లోనూ ఆమె నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సీఐడీ ధారావాహికతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నారు. ఇక అప్పటి నుంచి ఆమెను అంతా సీఐడీ శకుంతలగానే గుర్తిస్తున్నారు.